A1TV NEWS

నేటి ఆంధ్రప్రగతి

APTEL 2023/16425

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 92 ఆదివారం అక్టోబర్ 08 - 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


# ఇజ్రాయెల్ లో ఉగ్రదాడులు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించాయి -ప్రధాని మోదీ

హమాస్ తీవ్రవాద సంస్థకు చెందిన మిలిటెంట్లు పెద్ద సంఖ్యలో ఇజ్రాయెల్ లో చొరబడి విచక్షణ రహితంగా కాల్పులకు పాల్పడుతున్నట్టు వచ్చిన వార్తలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఇజ్రాయెల్ లో ఉగ్రదాడుల వార్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని తెలిపారు. ఉగ్రదాడుల్లో బలైన అమాయకుల కుటుంబాలకు, బాధితులకు సానుభూతి తెలుపుతున్నాం అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఇజ్రాయెల్ కు సంఘీభావం ప్రకటిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ లో స్పందించారు. కొంతకాలంగా ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. అయితే హమాస్ సంస్థ ఈ ఉదయం నుంచి ఇజ్రాయెల్ పై రాకెట్లతో విరుచుకుపడడంతో మళ్లీ ఉద్రిక్తతలు పెచ్చరిల్లాయి. కేవలం 20 నిమిషాల్లో హమాస్ గ్రూపు 5 వేల రాకెట్లు ప్రయోగించినట్టు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ లోకి హమాస్ ఉగ్రవాదులు భారీగా చొరబడినట్టు భద్రతా బలగాలు వెల్లడించాయి. పౌరులు ఇళ్లలోనే ఉండాలని, బయటికి రావొద్దని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) హెచ్చరికలు జారీ చేసింది. కాగా, ఇజ్రాయెల్ దక్షిణ భాగంలోని సీడెరట్ నగరంలో హమాస్ మిలిటెంట్లు కాల్పులు జరపగా, భారీగా ప్రాణనష్టం జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. హమాస్ దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్ భీకరస్థాయిలో ప్రతీకార దాడులకు దిగింది. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు పాలస్తీనాలోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని బాంబుల వర్షం కురిపించాయి. ఇజ్రాయెల్ ఇవాళ్టి దాడులను



అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్న నేపథ్యంలో, మధ్యప్రాచ్యంపై యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇక, హమాస్ రాకెట్ దాడులతో పెద్ద తప్పు చేసిందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోయావ్ గలాంట్ అన్నారు. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ తప్పక విజయం సాధిస్తుందని తెలిపారు.

# కృష్ణా జలాలపై సుప్రీంలో న్యాయ పోరాటం చేస్తాం. -మంత్రి అంబటి.



ఆంధ్ర ప్రగతి తాడేపల్లి అక్టోబర్ 07: కృష్ణా జలాల పునఃపంపిణీని ఆపేయాలని కేంద్రాన్ని కోరాం.. రాష్ట్రానికి నష్టం జరిగే విధానాన్ని మేం ఒప్పుకోం రాష్ట్రానికి నష్టం జరిగే విధానాన్ని మేం ఒప్పుకోమని మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. కృష్ణా జిల్లాలపై ఉన్న అడ్డంకులను తొలగించాల్సిందిగా కేంద్రాన్ని కోరామని తెలిపారు. కృష్ణా జలాల పునఃపంపిణీని ఆపేయాలని కోరామని, ఈ మేరకు ప్రధానికి సీఎం వైయస్ జగన్ లేఖ రాశారన్నారు. కృష్ణా జలాలపై న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా జలాల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. కొత్తగా విధి విధానాలు రూపొందించడానికి ఒప్పుకోం. ఏపీకి రావాల్సిన ప్రతి నీటిబొట్టును తీసుకుంటామని వెల్లడించారు. అన్యాయంగా తీసుకెళ్తామంటే ఒక్క నీటిబొట్టును కూడా వదులుకోమని చెప్పారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి రాసే అసత్య కథనాలకు మేం భయపడమని హెచ్చరించారు. సీఎం వైయస్ జగన్‌పై బురదచల్లడమే లక్ష్యంగా రామోజీ, రాధాకృష్ణ పనిచేస్తున్నారు అంటూ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు.

# ఎన్నికల శంఖారావాన్నిపూరించనున్న సీఎం జగన్.



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 07: ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. చంద్రబాబు అరెస్టు టిడిపి జనసేన పొత్తుతో కొత్త రాజకీయ సమీకరణాలు తెరమీదకి వస్తున్నాయి. సీఎం జగన్ ఢిల్లీ పర్యటన ముగిసింది. బీజేపీ పైన సీఎం జగన్ కు క్లారిటీ వచ్చింది. ఈ సమయంలో పార్టీ నేతలతో సమావేశం ఏర్పాటు చేసారు. ఎన్నికల సమరశంఖం పూరించనున్నారు. చంద్రబాబు అరెస్ట్ తో ప్లాన్ బీ అమలుకు ముఖ్యమంత్రి జగన్ సిద్దమయ్యారు. కీలక నిర్ణయాల ప్రకటనకు సీఎం జగన్ సిద్ధం అవుతున్నారు.

ముఖ్యమంత్రి రెండు రోజుల ఢిల్లీ పర్యటన పూర్తయింది. ఈ రోజు తాడేపల్లికి చేరుకోనున్నారు. చంద్రబాబు అరెస్ట్ తరువాత ఏపీలో రాజకీయ లెక్కలు మారుతున్నాయి. టీడీపీ, జనసేన పొత్తు ఖాయమైంది. బీజేపీ వీరితో కలిసి వస్తుందా రాదా అనేది చర్చనీయాంశంగా మారింది. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చానని పెడన సభలో చెప్పిన పవన్..తరువాత తాను ఎన్డీఏలోనే ఉన్నానని స్పష్టం చేసారు. ఇప్పుడు సీఎం జగన్ ఢిల్లీ పర్యటనలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఏపీకి సంబంధించిన పాలనా పరమైన అంశాలతో పాటుగా రాజకీయ వ్యవహారాలు..చంద్రబాబు అరెస్ట్ తరువాతి పరిణామాల పైన చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఇప్పుడు జగన్ ఎన్నికల కదన రంగంలోకి దిగేందుకు సిద్దమయ్యారు. ఈ నెల 9న విజయవాడలో జరిగే వైసీపీ ప్రతినిధుల సభలో సీఎం జగన్ ఎన్నికల సమరశంఖం పూరించనున్నారు. ఎమ్మెల్యేలు,ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపిపి లు..అనుబంధ సంఘాల నేతలను ఆహ్వానించారు. ఏపీకి జగన్ ఎందుకు అవసరం అనే కార్యక్రమ నిర్వహణ పైన ప్రధానంగా చర్చించనున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమం ద్వారా ఓట్ బ్యాంక్ మరింత సుస్థిరం చేసుకొనే దిశగా సీఎం జగన్ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా అర్హత ఉండి పథకాల్లో లేని లబ్దిదారులకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటుగా మరిన్ని కీలక నిర్ణయాల దిశగా ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఈ అయిదు నెలల సమయం పార్టీ నేతలంతా పూర్తిగా ప్రజల్లోనే ఉండేలా దిశా నిర్దేశం చేయనున్నారు. ఇక, చంద్రబాబు అరెస్ట్ తో పాటుగా టీడీపీ, జనసేన పొత్తుతో మారుతున్న రాజకీయ లెక్కల పైన సీఎం జగన్ పూర్తి స్పష్టతతో ఉన్నారని తెలుస్తోంది. చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని ప్రచారం చేస్తున్న టీడీపీ నేతలకు కౌంటర్ ఇచ్చేలా..స్కిల్ కేసులో వాస్తవాలు...సాంకేతిక అంశాలు కాకుండా...ఎక్కడా చంద్రబాబు తప్పు చేయలేదని టీడీపీ మద్దతు దారులు చెప్పకపోవటాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులను సూచించనున్నారు. ఇదే సమయంలో పొత్తుల కారణంగా మారే సామాజిక లెక్కలకు కౌంటర్ గా సీఎం జగన్ ప్లాన్ బీ తో సిద్దమయ్యారని సమాచారం. ఇప్పుడు ఢిల్లీ పర్యటనతో రాజకీయ సమీకరణం పైన స్పష్టతతో తిరిగి వస్తున్న జగన్.. ఎన్నికల రణక్షేత్రంలోకి దిగుతున్నారు.

# ఏపీ పురోగమించాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి

- -ధర్మాన కృష్ణదాస్



ప్రజల కోసం వైసీపీ పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. పేదల కోసం ఎంతో చేస్తున్న వైసీపీకి ప్రజలు మరోసారి అండగా నిలవాలని కోరారు. రాష్ట్రానికి మంచి జరగాలంటే మళ్లీ జగన్ ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమించాలంటే జగన్ మరోసారి సీఎం కావాలని అన్నారు. గ్రామ వాలంటీర్లు గత నాలుగేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తమ ప్రభుత్వ పని తీరును గత టీడీపీ ప్రభుత్వంతో పోల్చి చూడాలని ప్రజలను కోరారు. పార్టీ కార్యకర్తల సమావేశంలో ధర్మాన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సర్వత్రా ఆసక్తి ఎందుకు..?

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 07: దిగువ కోర్టుల్లో చంద్రబాబు మీద అభియోగాలు మోపిన కేసులకు సంబంధించి బెయిలా.. కస్టడీనా అనే దానిపై వాదోపవాదాలు ముగిశాయి. న్యాయస్థానాలు తీర్పును రిజర్వు చేశాయి. ఇప్పుడు అందరి దృష్టీ సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు రానున్న క్వాష్ పిటిషన్?పైనే ఉంది. అవినీతి నిరోధక చట్టంలో చేర్చిన 17 ఏ అమెండ్?మెంట్ చంద్రబాబు స్కిల్? కేసుకు వర్తిస్తుందా.. వర్తించదా అనే అంశం ప్రజల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. స్కిల్ కేసును సుప్రీం కొట్టేస్తుందని టీడీపీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అక్కడ కూడా బాబుకు చుక్కెదురేనంటూ వైసీపీ శ్రేణులు చెబుతున్నాయి. సుప్రీం కోర్టు వెలువరించనున్న తీర్పు భవిష్యత్తులో మార్గ నిర్దేశనంగా నిలుస్తుందని న్యాయ నిపుణులు అంటున్నారు.

స్కిల్ డెవలప్మెంట్ కేసు 2021లో నమోదైంది. చంద్రబాబును ఏ 37గా సీఐడీ పేర్కొంది. 2018లో అవినీతి నిరోధక చట్టంలో 17ఏను పొందుపరిచారు. ఈ చట్టం ప్రకారం గవర్నర్?అనుమతి తీసుకోకుండా చంద్రబాబును అరెస్టు చేయడం చట్ట విరుద్ధమని ఆయన తరఫు లాయర్లు సుప్రీం కోర్టులో వాదించారు. ఈ కేసుకు సంబంధించి 2016%--%17లోనే దర్యాప్తు ప్రారంభమైందని, అందువల్ల 17ఏ వర్తించదనీ సీఐడీ తరఫు న్యాయవాది



రోహత్గీ వాదించారు. ఇంతకీ నాడు ఏ అంశాలపై దర్యాప్తు జరిగింది.. అవి చంద్రబాబుకు వర్తిస్తాయా లేవా అనేది అత్యున్నత న్యాయస్థానం విచారణలో తేలాల్సి ఉంది.స్కిల్ కేసుకు సంబంధించి 2016 నుంచి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలు, సీఐడీ దర్యాప్తు ద్వారా రూపొందించిన డాక్యుమెంట్లు, సాక్ష్యాలను హైకోర్టులో సమర్పించారు. వాటన్నింటినీ పరిశీలించిన హై కోర్టు ఈ దశలో సీఐడీ దర్యాప్తును నిలిపేయలేమని చెప్పింది. దీనిపై విచారణ చేపట్టడం సరికాదంటూ చంద్రబాబు క్వాష్? పిటిషన్?ను తోసిపుచ్చింది. దీంతో చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అక్కడ చోటుచేసుకున్న వాదోపవాదాల అనంతరం హైకోర్టుకు సీఐడీ ఏవైతే డాక్యుమెంట్లు, సాక్ష్యాధారాలను సమర్పించిందో వాటన్నింటినీ సోమవారానికి తమ ముందు ఉంచాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

నాడు స్కిల్? డెవలప్?మెంటు కార్పొరేషన్‌లో మనీ లాండరింగ్? జరిగిందంటూ డిజైన్? టెక్? సంస్థకు సంబంధించిన రూ.30 కోట్లను ఈడీ అటాచ్? చేసింది. కొందర్ని అరెస్టు చేసింది. వాళ్లంతా బెయిల్?పై బయటకు వచ్చారు. డిజైన్ టెక్ సబ్ కాంట్రాక్టు సంస్థలు పన్ను చెల్లించలేదని జీఎస్టీ ఇంటెలిజెన్స్? అభియోగం మోపింది. ఇంకా స్కిల్? డెవలప్?మెంటు కార్పొరేషన్?కు సంబంధించి ఐటీ కూడా విచారణ చేపట్టింది.కేంద్ర దర్యాప్తు సంస్థలన్నీ అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలతో దర్యాప్తు చేసిన తర్వాత కేసు సీఐడీకి బదిలీ అయింది. ఆ సంస్థలేవీ కూడా చంద్రబాబుకు నిధులు మళ్లినట్లు ఎలాంటి సాక్ష్యాధారాలను చూపలేదు. సోమవారం సుప్రీం కోర్టు కేసు నమోదుకు ముందే ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటుందా ! ఆయా దర్యాప్తు సంస్థలు చేపట్టిన విచారణ నివేదికల్లో చంద్రబాబు ప్రస్తావన ఉందా ! ఒకవేళ ఉంటే వాటికి ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయా అనే కోణంలో సుప్రీం కోర్టు పరిశీలించే అవకాశాలున్నాయి. దీన్నిబట్టి చంద్రబాబు క్వాష్? పిటిషన్? నిలుస్తుందా లేదా అనేది తేలిపోతుందనే అభిప్రాయాన్ని న్యాయ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

# ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 07:
జిల్లా వ్యవసాయ అధికారిమోహన రావు ఆదేశాల మేరకు నంద్యాల లోని ఎరువుల మరియు పురుగు మందుల దుకాణాలను వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీ లలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ మరియు నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు, శని వారము నంద్యాల లోని రిటైల్ ఎరువుల దుకాణాలలో తనిఖీ లు నిర్వహించడం జరిగినది.ఇందులో బాగంగా శివ సంతోష్ రెడ్డి ఏజెన్సీస్ మరియు న్యూ వసు వాహిని ఏజెన్సీస్ లలో తనిఖీ లు నిర్వహించి న్యూ వసు వాహిని ఏజెన్సీస్ లో 48000/- రూపాయలు విలువ చేసే ఎరువులను సరైన ధృవ పత్రాలు లేని కారణంగా స్టాక్ నిలుపుదల చేయడమైనది.అలాగే యూరియా భౌతిక నిలువలు మరియు ఈ పాస్ మిషన్ లలో వున్న స్టాక్ వివరాలను సరి చూడడము జరిగినది. వారికి వచ్చిన ఎరువుల స్టాక్ లను మరియు బిల్లులను తనిఖీ చేశారు.సహాయ వ్యవసాయ సంచాలకులు రాజశేఖర్ నంద్యాల మండలములోని ప్రతి ఎరువుల మరియు పురుగు మందుల యాజమానులు ప్రభుత్వం ( వ్యవసాయ శాఖ)నుండి అనుమతులు వున్న ఎరువులు మరియు పురుగు మందులు మాత్రమే అమ్మాలని, స్టాక్ బోర్డ్ ప్రతి రోజూ అప్డేట్ చేయాలని, ఎరువులు మరియు పురుగు మందులు కొన్న ప్రతి రైతు కి బిల్లు కచ్చితంగా ఇవ్వాలని తెలియజేశారు.ప్రతి ఎరువుల ధుఖాన యాజమానులు తప్పని సరిగా ఐఎఫ్ఎంఎస్



మెషీన్ లో మరియు ఫిజికల్ స్టాక్ రిజిస్టర్ స్టాక్ లు సమానంగా వుండాలని, అలాగే ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కన్నా ఎవరైనా ఎక్కువగా అమ్మితే వారిపై ఎఫ్ సి ఓ 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# నోటిఫికేషన్ ఇవ్వకుండా పోస్టులు భర్తీ చేసిన ఆర్డిఓ దాస్‌ను సస్పెండ్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు అక్టోబర్ 07:
నంద్యాల జిల్లాఆత్మకూర్ రెవిన్యూ డివిజన్లో ఖాళీగా ఉన్న పోస్టులను నోటిఫికేషన్ ఇవ్వకుండా తమ కనుసైగలలో తమ అనుకూల వారికి పోస్టులను భర్తీ చేయడానికి సిద్ధపడిన ఆత్మకూర్ ఆర్డీవో మిరియం దాస్ ను అవినీతి పై విచారణ చేసి సస్పెండ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆత్మకూర్ ఆర్డీవో ఆఫీస్ లో 4 అటెండర్ పోస్టులు ఒక డ్రైవర్ పోస్ట్ ఒక వాచ్మెన్ పోస్టు ఉండగా ఆత్మకూరుఆర్డిఓ మిరియం దాసు నోటిఫికేషన్ ఇవ్వకుండా తమకు అనుకూలం మైనవారికే పోస్టింగ్ ఇస్తున్నట్టు వారు ఆరోపించారు. ఈ సందర్భంగా పోస్టింగుల వివరాలు ఆర్డిఓ డ్రైవర్ గా పనిచేస్తున్న వెంకటేష్ వీఆర్ఏ గా పనిచేస్తున్న రేణుక భర్తకు రేణుక మర్దికి అలాగే కరివేనా విఆర్ఓ పనిచేస్తున్న శంకర్ రెడ్డి గారి బంధువులకు మరియు కొత్తపల్లె డీటీగా పనిచేస్తున్న పెద్దన్న బంధువులకు ఆర్డిఓ తో మాట్లాడుకొని కలెక్టర్ ఆఫీసుకు ప్రపోజల్ పంపినట్లు దీనిపై విచారణ నిర్వహించలని వారు అన్నారు. ఆత్మకూర్ సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలోసీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆత్మకురు ఆర్డిఓ ఆఫీసు ఉద్యోగాలు నియమించడం ఏంటి అని వారు ప్రశ్నించారు. ఏ ప్రభుత్వ కార్యాలయం అయినా మొదట నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత ఉద్యోగాల భర్తీ చేస్తారు .కానీ ఇక్కడ మాత్రం ఆర్డిఓ మిరియం దాసు గారు ప్రత్యేక చట్టం నడిపిస్తున్నరు వారి కనుసైగలో ఉన్న వారికి మాత్రమే పోస్టింగ్ మంజూరు చేస్తున్నారు. ఎంతోమంది నిరుద్యోగం ఉన్నప్పటికీ వారికి అనుకూలమైన వారికే ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని శ్రీనివాసులు ప్రశ్నించారు. వాటిని నిలిపివేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్డీవో కార్యంలో అవినీతికి అంతులేకుండా పోతుందని వారు వివరించారు. ఎవరికి తెలియకుండా ఎలా పోస్టులు భర్తీ చేస్తారని ఆయన ప్రశ్నించారు సచివాలయం పోస్టులు భర్తీ చేసేటప్పుడు కాంట్రాక్టర్ బేసిక్ పైనే నోటిఫికేషన్ విడుదల చేశారు మరి ఆత్మకూరు ఆర్డీవో ఆఫీస్ లో ఖాళీగా ఉన్న పోస్టులకు ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వకుండా రహస్యంగా కలెక్టర్కు పంపారని వారు విమర్శించారు. వాటిని నిలిపివేయకపోతే ఆందోళన చేపడతామని సిపిఐ కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆత్మకూర్ ఆర్డీవో ఆఫీస్ లో వారు ముగ్గురు ఏది చెపితే అదే పని జరుగుతుంది.
నంద్యాల జిల్లా ఆత్మకూరు ఆర్డీవో ఆఫీస్ లో వారి ముగ్గురు ఆర్డిఓకు ఏది చెప్పితే అది పని జరుగుతుంది. ముగ్గురు డ్యూటీలు ఒక ఏవో ఒక జూనియర్ అసిస్టెంట్ ఒక సీనియర్ అసిస్టెంట్ ఉన్నప్పటికీ వీరికి తెలియకుండా ఫైలు బయట నుంచి చేపించుకొని వచ్చి వీళ్లు ముగ్గురే ఆర్డీవో ఆఫీస్ లో పనిచేస్తున్నవీఆర్ఏ రేణుక అటెండర్ నాగరాజు డ్రైవర్ వెంకటేశులు వీరే ఆఫీసుకు ఆర్డిఓకు అనుసంధానం వీరు చెప్పితే ఏ ఫైలైన సరే బయట నుండి తయారై వచ్చి ఆర్డిఓ సంతకం పెట్టే చాలు వీళ్లకు ముట్టాల్సినది ఫోన్ పే ద్వారా కానీ




రహస్యంగా గాని వచ్చి ఇస్తారు. ఆర్ డి ఓ ఆఫీస్ లో ఇంత మంది స్టాఫ్ ఉండి కూడా తూతూ మంత్రంగా ఫైల్ వస్తున్నాయి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు వివరించారు. ఒక ఏవో కాలయాపన కోసమే వచ్చి వెళ్తున్నట్లు ఆత్మకూరు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆర్డిఓ ఆఫీస్ లో అవినీతికి అక్రమాలకు అంతులేకుండా పోతుంది. జిల్లా అధికారులు సైడ్ లేదని అడిగితే వారికి ఫైల్ రాయడానికి రాదని సమాధానం చెప్పి ఆర్డిఓ దాస్ వస్తున్నారు.
ఆర్ డి ఓ ఆఫీస్ లో వీరి ముగ్గురు ద్వారా కనీసం రోజుకు 60, 70 లక్షల రూపాయలు లేనిదే వీళ్ళు బయటికి వెళ్లారు. ఆర్ ఓ ఆర్ , కేసుల్లో వీఆర్ఏ, రేణుక ఏది చెప్పితే అది ఆర్డీవో కరెక్ట్ అని సంతకం పెట్టిస్తాడు. డ్రైవర్ వెంకటేశం ఆర్ డి ఓ ను కలవాలంటే వీనని కలవాల్సిందే లేకపోతే పనులు కావు వీణతో మాట్లాడిన తర్వాతనే ఆర్డిఓ ను కలవాలి. దీనిపై సమగ్ర విచారణ జరిపించి కలెక్టర్ సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# భూమా ఆధ్వర్యంలో 25వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు.

**-ధీక్షలో పాల్గొన్న నంద్యాల లీగల్ సెల్ న్యాయవాదులు మరియు 23 వార్డ్ టీడీపీ నాయకులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 25 వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 25 వ రోజు శనివారం నంద్యాల లీగల్ సెల్ న్యాయవాదులు మరియు 23 వార్డ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
దీక్షను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ 25 వ రోజు రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్న న్యాయ వాదులకు, 23 వార్డ్ నాయకులకి, కార్యకర్తలకు అందరికి ధన్యవాదాలు తెలియజేసారు. నిన్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే కూడా చెప్పడం జరిగింది చంద్రబాబు ఎంత మంచి చేశారో మాకు కనిపిస్తుంది మీకు కన్పించలేక పోతుందా అని చంద్రబాబు నాయుడు గురించి గొప్పగా ఇతర రాష్ట్రాల నాయకులు, ఆయన నుంచి మంచి పొందిన వారు అందరూ కూడా చంద్రబాబు నాయుడు గురించి చెప్పడం జరుగుతావుంది. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను అంత కూడా మేనేజ్ చేసి ఇంకా బాబుని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో, కక్షపురితంగానే ఆయనను బయటికి రాకుండా చేసారని అందరూ భావిస్తున్నారు. ఇప్పుడు ప్రతి



గ్రామ గ్రామాలనుంచి ప్రతి ఒక్క కార్యకర్త చంద్రబాబు నాయుడు గారికి సపోర్ట్ గా మేమంతా ఉన్నామని ముఖ్యంగా మహిళలు కూడా రోడ్ల పైకి వచ్చి బాబుకి సపోర్ట్ తెలియాయజేస్తున్నారు. అనంతరం ధీక్షలో పాల్గొన్నవారికి నంద్యాల పట్టణ టీడీపీ అధ్యక్షుడు మనియార్ ఖాలీల్ అహ్మద్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. 24 వ రోజు ధీక్షలో పాల్గొన్న నంద్యాల లీగల్ సెల్ న్యాయవాదులు రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ జేవీ మనోహర్ రెడ్డి, నంద్యాల పట్టణ టీడీపీ వైస్ ప్రెసిడెంట్ వెంకటేస్వర్లు, నంద్యాల టీడీపీ పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ నటరాజ్, రమణ రెడ్డి,టీడీపీ స్పోక్ పర్సన్ నరేంద్ర కుమార్ రెడ్డి, సెక్రెటరీ లాయర్ బాబు, భూమా వెంకట రెడ్డి, .బాల సుబ్బయ్య, వెంకటేశ్వర రావు, సుబ్రమణ్యం, బలహాజి, రాఘవేంద్ర, చిన్న పుల్లనన్న, సదా శివుడు, ప్రసాద్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, 23 వార్డ్ టీడీపీ ఇంఛార్జి అమిదెలా చందు, వికలాంగుల సంఘం నాయకులు, నునేపల్లె టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ధీక్షలో పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమం ఏర్పాటు.

- నంద్యాల జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:
ఆంధ్రప్రదేశ్ డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాలమేరకు మరియు కర్నూలు రేంజ్ డి ఐ జి ఎస్.సెంథిల్ కుమార్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లా ఎస్పీకె. రఘువీర్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజలు పోగొట్టుకున్న మొబైల్ రికవరీ చేయడం జరిగింది. వాటిని అక్టోబర్ 8వ తేదీ ఆదివారం నాడు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆద్వర్యంలో మొబైల్ రికవరీ మేళా ఏర్పాటు చేయడం జరిగింది.



నంద్యాల జిల్లాలో మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు మరియు 9121101107 కు వాట్స్ యాప్ లో అప్లై చేసుకున్నా వారు మీ ఆధార్ కార్డ్ తో పాటు మొబైల్ కు సంబందించిన దృవపత్రాలను తీసుకొని జిల్లా పోలీసు కార్యాలయానికి ఉదయం 08:30 గంటలకు రావాలని తెలియజేయుచున్నము.ఇప్పటికే రికవరీ అయిన మొబైల్ కు సంబందించి ఫిర్యాదు చేసిన వారి నంబర్ ఆదారంగా వారికి ఫోన్ చేయడం జరిగింది. కావున మీరు పోగొట్టుకున్న మొబైల్ లను సంబందిత దృవపత్రాలను పరిశీలించి మీకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడమైనది.గమనిక: జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఫోన్ ద్వారా మీ యొక్క మొబైల్ దొరికింది అని సమాచారం పొందిన వ్యక్తులు మాత్రమే జిల్లా పోలీసు కార్యాలయానికి రావాలని తెలియజేయడమైనది.

# ఉమ్రా యాత్రికులకు వీడ్కోలు పలికిన ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:
నంద్యాలకు చెందిన అల్ అమీన్ హజ్, ఉమ్రా టూర్స్ %ఉ%ట్రావెల్స్,అధినేత హాఫీజ్ సలీమ్ ఆధ్వర్యంలో పవిత్ర ఉమ్రా వెళ్లే యాత్రికులకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.
ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఉమ్రా యాత్రికులకు సన్మానించి భోజన ఏర్పాట్లు చేయడం మాకు అల్లాహ్ ఇచ్చిన గొప్ప అవకాశమనిఅన్ని త్యజించి, రెండు గుడ్డలు కప్పుకుని నిరాడంబరంగా పవిత్ర మక్కా యాత్రకు వెళ్ళేవారు ఎంతో నిష్టతో ఉమ్రా ఆచరిస్తారని, దైవానుగ్రహము కల్గిన వారే ఉమ్రా చేస్తారన్నారు.ప్రపంచ నలుమూలల నుండి దైవగృహం అయిన మక్కాను సందర్శించి ప్రదక్షించె సన్నివేశం ఓ చారిత్రక ఘట్టమని,ఉమ్రా చేసే వారి ప్రార్ధనలు అల్లాహ్ అనుగ్రహిస్తాడు కాబట్టి భారత దేశం సుభిక్షంకోసం,ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్ని నిర్బంధాలు దాటి జైలు నుండి త్వరగా బయటకు రావాలని ప్రార్థించమని ఉమ్రా యాత్రికులకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఉమర్ రాషాది మౌలానా బాసిద్ మహబూబ్ బాషాఅలీసుహైల్ రానాతదితరులు పాల్గొన్నారు

## బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయండి.

**-అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 07:
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల12లోగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టెస్ట్ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం టెక్కే మార్కెట్ యార్డులో గల ఈవీఎం గోడౌనులో... బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్ పనితీరుపై జరుగుతున్న యాక్సప్టెన్సీ టెస్ట్ విధానాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎంల పనితీరును పరిశీలించడానికి బెల్ కంపెనీ నుంచి ఇంజనీర్లు రావడం జరిగింది అన్నారు. వారి ఆధ్వర్యంలో ఎలాంటి తప్పులు జరగకుండా యాక్సప్టెన్సీ టెస్ట్ పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. నంద్యాల జిల్లాకు మొత్తం 5000 బ్యాలెట్ యూనిట్లు (బియూలు), 3000 కంట్రోల్ యూనిట్లు, 4900 వివి ప్యాట్స్ రావడం జరిగిందన్నారు. నోడల్ అధికారి ఆర్డీవో ఆధ్వర్యంలో వీటన్నింటిని బెల్ ఇంజనీర్లతో పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల యాక్సప్టెన్సీ టెస్ట్ ప్రక్రియకు ఓవరాల్ ఇన్చార్జి అధికారులుగా డిఆర్ఓ పుల్లయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి వ్యవహరిస్తారన్నారు.

# గుర్తించిన బడి ఈడు పిల్లలు నమోదు సర్వే పూర్తి చేయండి.

**-జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో గుర్తించిన కొత్త వ్యాధులకు ఖచ్చితమైన ట్రీట్మెంట్ ఇవ్వండి.**

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 07:
అన్ని జిల్లాల్లో గుర్తించి పెండింగ్ లో ఉన్న బడి ఈడు పిల్లల నమోదు సర్వే (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి ఏపీ సెక్రటేరియట్ నుండి వర్చువల్ విధానంలో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, స్త్రీశిశు సంక్షేమం, బాల్య వివాహాల నిరోధక చర్యలు, పాఠశాల విద్య, హౌసింగ్, జగనన్నకు చెబుదాం – స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో పాటు జిల్లాధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కారదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో పెండింగ్ ఉన్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో గుర్తించిన కొత్త వ్యాధులకు ఖచ్చితమైన ట్రీట్మెంట్ ఇచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులను సూచించారు. జగనన్న లేఔట్లలో మౌలిక సదుపాయాలతో పాటు ఆర్బీల నిర్మాణ పనులను ఈనెల 10వ తేదీలోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పూర్తి చేయదంతో పాటు నాడు నేడు కింద చేపట్టిన పనులు కూడా త్వరితగతన పూర్తి చేయాలని డిఇఓ సుధాకర్ రెడ్డిని



ఆదేశించారు. జగనన్న లేఔట్లలో మంజూరు చేసిన 98 ఆర్బీల నిర్మాణాల పనుల్లో భాగంగా పూర్తి దశకు వచ్చిన నిర్మాణ పనులు ఈనెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా నిర్దేశించిన సర్వేను పూర్తి చేయడంతో పాటు సంబంధిత అంశాల్లో తీసుకోవలసిన చర్యలపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

# వ్యవసాయ ఆధారిత కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి.

**-బ్యాంకర్ల సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 07:
ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద భూములు ఇచ్చిన లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి బ్యాంకర్లు, జిల్లా అధికారులను సూచించారు. శనివారం కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో నాబార్డ్ డిడియం సుబ్బారెడ్డి, యూబీఐ రీజినల్ హెడ్ పి.నరసింహారావు, స్టేట్ బ్యాంక్ రీజినల్ హెడ్ పి శ్రీనివాసులు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ హెడ్ పిఎస్ నవీన్ కుమార్, ఎల్డియం రవీంద్ర కుమార్ ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద భూములు ఇచ్చిన లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే వ్యవసాయ ఆధారిత పంటల కౌలు రైతులకు కూడ లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన పిఎంజిఎస్ వై, జగనన్న తోడు, స్వయం సహాయక బృందాల మహిళలకు, జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించుకునే లబ్ది దారులకు, టిడ్కో గృహ లబ్ధిదారులకు విరివిగా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు.
5 కి.మీ దూరంలో బ్యాంకింగ్ సేవలు లేని చెంచు గూడెంలు, గ్రామాలను బ్యాంకులకు అనుసంధానం చేస్తూ బిజినెస్ కరస్పాండెంట్లను నియమించాలని



జెసి సూచించారు. ఇంటింటికి కొత్త పంట రుణాలు, పశు సంపద రుణాలు, మత్స్యకారుల రుణాలకు సంబంధించి అర్హత కలిగిన రైతులకు సంబంధించిన శాఖలను అనుసంధానం చేస్తూ రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని జెసి ఆదేశించారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి.

**- మందకృష్ణ మాదిగ.**

ఆంధ్ర ప్రగతి ఆలంపూర్ అక్టోబర్ 07:
రాబోయే శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర శనివారం ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు సందర్భంగా ముందుగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని అక్కడి నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చిన కార్యకర్తలతో కలిసి సభ ప్రాంగణం వరకు పాదయాత్రగా వచ్చారు. అనంతరం సభలో మాట్లాడుతూ%ౄా% రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధ కల్పించాలన్నారు. నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ, మహిళ తదితర బిల్లులను వెంటనే ఆమోదింప చేస్తున్నారు.
ఎస్సీ వర్గీకరణ బిల్లును ఎందుకు చేయడం లేదని డిమాండ్ చేశారు. రాంచందర్ కమిషన్ ఎస్సీ వర్గీకరణ చేయకపోతే వారికి అన్యాయం జరుగుతుంది అని చెప్పారు. కమిషన్ చెప్పిన ఎందుకు చేయడం లేదన్నారు. 58 ఏళ్లుగా అన్ని పార్టీలు ఎస్సీలకు అన్యాయం చేస్తున్నాయి మమ్మల్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. 2017 లో సీఎం కేసీఆర్ కూడా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామన్నారు గాని ఇంతవరకు తీసుకెళ్ల లేదన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ



వర్గీకరణ బిల్లును కచ్చితంగా ఆమోదింప చేసుకోవాలనే ఉద్దేశంతోనే మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. అక్టోబర్ 7 నుండి నవంబర్ 7 వరకు నెల రోజుల పాటు సాగే పాదయాత్ర లో తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్ణాటక నుంచి కూడా పెద్ద ఎత్తున పాల్గొననున్నారని మంద కృష్ణ తెలిపారు.

# ప్రతి గడపకు ప్రభుత్వ కార్యక్రమాలను వివరించండి.

**- సైనికుల్లా ప్రతి ఒక్కరు కృషి చేయాలి... ఎమ్మెల్యే గంగుల**



ఆంధ్ర ప్రగతి రుద్రవరం, అక్టోబర్ 07:
గ్రామాలలో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని వైసిపి నాయకులు కార్యకర్తలు మండల కన్వీనర్లు గృహ సారథులు గ్రామ వాలంటీర్లకు సూచించారు. మండల కేంద్రమైన రుద్రవరం లోని అమ్మవారి శాల కళ్యాణ మండపంలో వైసిపి నాయకులు ఏర్పాటుచేసిన సమావేశ కార్యక్రమంలో శనివారమైన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో ఆరు నెలల్లో ఎన్నికలు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని వైసిపి నాయకులు కార్యకర్తలు గృహసారథులు కన్వీనర్లు గ్రామ వాలంటీర్లు పట్టుదలతో వైసిపి మళ్లీ అధికారం వచ్చేలాగా కృషి చేయాలని వారికి పిలుపునిచ్చారు. ప్రధానంగా నవంబర్ ఒకటో తేదీ నుండి 45 రోజులపాటు మండలంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ అందించిన పథకాలు తెలుగుదేశం పార్టీ చేస్తున్న అబద్ధపు హామీలు తదితర అంశాలపై ప్రజలకు వివరించాలని సూచించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు 2014 2019లో ప్రజలకు తీర్చలేని అబద్ధపు హామీలు ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధిపై ప్రజల్లో తీసుకువెళ్లి ప్రజలు మళ్ళీ వైసీపీకి అధికారం చేపట్టేలా సైనికుల్లా గంగుల వర్గం శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఒక వాలంటీర్ పరిధిలోని 50 కుటుంబాలలో రోజు సమయం కేటాయించి వారికి ప్రభుత్వ పనితీరును తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన మోసాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకుడు గంగుల మనోహర్ రెడ్డి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ఎంపీపీ మబ్బు బాలస్వామి విజయ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి వైసిపి సీనియర్ నాయకులు గంగిశెట్టి మద్దిలేటి శెట్టి, చోళవేటి సూర్యనారాయణ శెట్టి, నూకల కృష్ణమూర్తి, వైసీపీ మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి మండల కన్వీనర్ పాణ్యం నాగేష్ తోపాటు ఆయా గ్రామాల నుండి తరలివచ్చిన పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.

ఆంధ్ర ప్రగతి గాజుల పల్లె అక్టోబర్ 07:
శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం మజార గ్రామపంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయపురం చెక్పోస్ట్ దగ్గర ప్రధాన రహదారి అయిన నంద్యాల – గిద్దలూరు వెళ్లే రోడ్డు మార్గంలో పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారని, ఆదమరిస్తే పెను ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని వాహనదారులు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పెద్ద పెద్ద గుంతలకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



# క్రికెట్ బెట్టింగ్ జోలికెళితే కఠిన చర్యలు తప్పవు.

**-క్రికెట్ బెట్టింగ్ ను జిల్లాలో లేకుండా చేసేందుకు పోలీసు యంత్రాంగం సన్నద్ధం.**

**-జిల్లా ఎస్పీకె. రఘువీర్ రెడ్డి హెచ్చరిక.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:
అమాయక ప్రజలను, యువకులను లక్ష్యంగా చేసుకొని, ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి హెచ్చరించారు. ఐ సి సి క్రికెట్ ప్రపంచ కప్ 2023 నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిఘా పెంచడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించబోమన్నారు. ఏ పి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే సదరు సమాచారాన్ని డయల్ 100 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్.పి గారు విజ్ఞప్తి చేశారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉంటాయని యువత గుర్తెరగాలని, కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా బ్రతకాలని, బెట్టింగ్ రాయుళ్ళ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి సూచించారు.




# అక్రమ కేసుల నుండి చంద్రబాబు త్వరగా బయటకు రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 07:
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నుండి తొందరగా బయటికి రావాలని అదేవిధంగా ఆయనపై ఉన్న అక్రమ కేసులన్నీ తొలగించబడాలని 2024 లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ రుద్రవరం మండలం వాసాపురం గ్రామంలో వాసాపురం వెంకటేశ్వర స్వామి కి టిడిపి మహిళా నాయకురాలు విజయ గౌరీ యాదవ్ పూజలుచేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి సుభద్రారెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గం అధ్యక్షురాలు శ్రీమతి విజయ గౌరీ యాదవ్



# పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 07:
ఏపీలో పగటి ఉష్ణోగ్రతలు తారా స్థాయికి చేరుకున్నాయి. నైరుతి రుతుపవనాల తిరోగమనం కారణంగా ఎండ తీవ్రత ఆకస్మాత్తుగా రెండు నుంచి మూడు డిగ్రీలకు పెరిగిపోయింది.
దీనితో భానుడు భగభగ మంటున్నాడు. ఈ నేపథ్యంలో వేడి తీవ్రత అధికంగా ఉంది. ఓపక్క పెరిగిన వేడి తీవ్రత.. మరోపక్క ఉక్కపోత దీనితో మిడ్ సమ్మర్ ను తలపిస్తోంది అంటున్నారు ప్రజలు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పరిస్థితి తీవ్రంగా ఉంటోంది. ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వినియోగించక పోతే ఇళ్లు, కార్యాలయాల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. కాలం కాని కాలంలో ఎండ తీవ్రత తార స్థాయికి చేరుకోవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పెరిగిన ఉష్టోగ్రతల కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకి రావాలనంటేనే భయపడుతున్నారు. అక్టోబర్,నవంబర్ ఈ రెండు నెలల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు తిరోగమనంలో ఉన్నాయి. దీని కారణంగా మేఘాలు ఏర్పడడం లేదు. దీనికి తోడు తీర ప్రాంతం కావడం చేత గాలిలో తేమ శాతం పెరుగుతుంది. దీని కారణంగా ఉక్కపోతగా ఉంటుంది. అక్టోబరు 15 నాటికి రుతుపవనాల నిష్క్రమణ పూర్తవుతుంది.



ఆంధ్ర ప్రగతి



## ప్రభుత్వ ఆదేశాలు పాటించని

# మున్సిపల్ అధికారులు.!

**-ప్లానింగ్ సెక్రెటరీ లను బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లుగా చేసుకోవచ్చు. -అర్హత వున్న నలుగురికి అవకాశం.**

**- రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాలు అమలు.-నంద్యాల జిల్లా కేంద్రం కావడంతో పెరిగిన పట్టణం.**

**-పనిభారం ఎక్కువ...సిబ్బంది తక్కువ. -జీఓ వచ్చి రెండునెలలు కావస్తున్నా అధికారుల్లో చలనం నిల్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 07:

రాష్ట్ర ప్రభుత్వం అర్హత కల్గిన ప్లానింగ్ సెక్రెటరీ లకు గుడ్ న్యూస్ తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్, మున్సిపాలిటీలలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులకు పని భారం అధికమైంది.టౌన్ ప్లానింగ్ లో ఖాళీలు అధికంగా వుండడంతో ప్రస్తుతం పని చేస్తున్న అధికారులకు పని భారం అధికమైంది.వైయస్సార్ ప్రభుత్వంలో మున్సిపాలిటీ లో పని భారం తగ్గించడానికి సచివాలయాలు ఏర్పాటు చేసి ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పించింది.సచివాలయంలో చేరిన ఉద్యోగులకు మొదట్లో 15 వేలు జీతాలు ఇచ్చింది.రెండవ ఏడాది వారిని రెగ్యులర్ చేసి 30 వేలు జీతాలు ప్రకటించడంతో ఉద్యోగులు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం సచివాలయం లో పని చేస్తున్న ప్లానింగ్ సెక్రటరి లకు తీపి కబురు చెప్పింది.కార్పొరేషన్,మున్సిపాలిటీ ల్లో పని చేస్తున్న ప్లానింగ్ సెక్రెటరీ ల్లో అర్హత కల్గిన నలుగురికి బిల్డింగ్ ఇన్స్పెక్టర్ గా తీసుకోవచ్చని ప్రభుత్వం జీఓ ఇచ్చింది.నంద్యాలలో 42 వార్డుల్లో 42 మంది ప్లానింగ్ సెక్రెటరీ లు పని చేస్తున్నారు.నేతలు,అధికారులు 42 మందిలో ఆ నలుగురు అదృష్టవంతులు ఎవరో తెలియాల్సివుంది. ప్రజా ప్రతినిధులు,అధికారులు ఆలస్యం చేయకుండా నలుగురికి అవకాశం కల్పిస్తే పట్టణంలోని అక్రమ కట్టడాలను అరికట్టడంతో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది.ప్రభుత్వం జీఓ ఇచ్చి రెండునెలలు గడుస్తున్నా దేవుడు వరమిచ్చినా పూజారి కరునించడం లేదన్న సామెత గుర్తుకు వస్తుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పని భారం




తగ్గించుకోవడానికి,ప్రభుత్వానికి ఆదాయం కోసం ఇప్పటికే కొందరిని నియమించినట్లు సమాచారం.నంద్యాల మున్సిపల్ టౌన్ ప్లానింగ్ లో ఆ అదృష్టవంతులు ఎవరో తెలియాల్సి ఉంది

# చలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 07:

నంద్యాల కమిటీ సభ్యులు చలో తిరుపతి కార్యక్రమానికి బయలుదేరిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు. హత్తి రామ్ బాలాజీ మఠాన్ని మరియు పొలాలు మరియు స్థలాల సంబంధించి కొన్ని భూములు అన్యకాంతమైనవిని వాటిని కాపాడుకోవడానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పెద్ద ఎత్తున తిరుపతికి ప్రయాణం. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు వెంకటరమణ నాయక్ మాట్లాడుతూ




అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడు బంజారా గోత్రానికి చెందిన బాలాజీ ఆ భక్తుడు 12 సంవత్సరాలు కొండపైన రామ పత్రాలు భుజించి తపస్సు చేసినటువంటి జ్ఞాని బంజారాల వంశానికి కలియుగ దైవం శ్రీ హతిరాం బావాజీ వెంకటేశ్వర స్వామి తో పాచికలాడేటువంటి భక్తుడు బంజారా జాతికి చెందిన సుగాలీలు అని పిలువబడే బంజారా భక్తుడు, తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లిన భక్తులు ప్రధమంగా నాటి బంజారా భక్తులు వెంకటేశ్వర స్వామికి మా యొక్క సంస్కృతి సంప్రదాయం ప్రకారం భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించిన తర్వాతనే హథిరాం బాలాజీ దర్శనం చేసుకుంటారు ఇది చరిత్ర. బంజారాల సంప్రదాయం నేడు పాలక వర్గం వమ్ముచేస్తున్నారు మా హాథిరాం మఠనికి సంబంధించిన ఎన్నో ఎకరాలు భూమి అన్యాక్రాంతం అవుతుంది అక్కడ అగ్రస్థానంలో ఉన్న నాయకులు దళారీ వ్యవస్థ ఆ భూములలో గుడిసెలు వేసుకోన్నారు. మరి కొందరు అమ్ముకుంటున్నారు. సుగాలీలా లంబాడీల బంజారాల సంబంధించి ప్రజా సంఘా అందరు ఎకమై హథిరాం మఠన్ని కాపాడుకోవాలి రాజకియం వేరుసంఘులు వేరు కాని జాతి ఒక్కటే ఈనెల 8 9 10 తేదీలో జరిగే సమావేశానికి ప్రతి బంజారా నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని మనవి. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్ ఆలిండియా బంజారా సేవా సంఘం యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె బాలా నాయక్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు విజయ్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు దేశావత్ రామ్ బాలాజీ నాయక్. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బిలావత్ సుధాకర్ నాయక్ జర్నలిస్ట్ మల్లేష్ నాయక్.

# వైసీపీ నేతలకు పిచ్చి బాగా ముదిరింది


**- పార్టీకి విరాళాలు ఇస్తే అక్రమ సొమ్ము అంటారు?**

**- జైలులో ఉన్నా ప్రజల గురించే చంద్రబాబు ఆలోచన - ఇంటూరి నాగేశ్వరరావు**


కందుకూరు,

చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న 28 రోజుల నుంచి, ప్రతి నిమిషం ప్రజల గురించే ఆలోచిస్తున్నారని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా కందుకూరులో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 25వ రోజుకు చేరుకున్నాయి.

దీక్ష ముగింపు సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో మూడువేల కోట్ల అవినీతి జరిగిందని మొదట చెప్పిన వైసీపీ నేతలు, తర్వాత 370 కోట్లు అని, ప్రస్తుతం 27 కోట్లు అని రోజుకో మాట మారుస్తున్నారని తెలిపారు. అసలు అవినీతి జరగని విషయంలో, ఎంత గగ్గోలు పెట్టినా చంద్రబాబుపై మచ్చ వేయలేరని అన్నారు. పార్టీకి వచ్చిన విరాళాలను, అక్రమ సొమ్ము అంటూ ప్రభుత్వం ఆరోపించడాన్ని నాగేశ్వరరావు తప్పుపట్టారు. గత ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి ఎంతమంది వ్యక్తుల దగ్గర, ఎన్ని సంస్థల దగ్గర బెదిరించి విరాళాలు తీసుకున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నుంచి వంద రూపాయలు చొప్పున విరాళాలు తీసుకుని, ప్రతి ఒక్కరికి బీమా సౌకర్యం కల్పిస్తుందని, ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబాలను



ఆదుకుంటుందని నాగేశ్వరరావు తెలిపారు. టిడిపి శ్రేణులపైకి పోలీసులను ఉసిగొలిపి, జగన్మోహన్ రెడ్డి బెదిరింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు సైకో చెప్పిందల్లా చేయాల్సి వస్తుందంటూ పోలీసులు లోలోపల మదన పడుతున్నారని నాగేశ్వరరావు అన్నారు. అసలు పనే జరగని అమరావతి రింగురోడ్డు విషయంలో, లోకేష్ ని జైలుకు పంపేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నారని అన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో కొన్ని సామాజిక వర్గాల మధ్య చిచ్చుపెట్టి, లబ్ధి పొందడం స్థానిక శాసనసభ్యుడికి బాగా అలవాటని నాగేశ్వరరావు విమర్శించారు. ఈసారి కూడా అలాంటి జిత్తులమారి ప్లాన్లు ఆయన మళ్లీ మొదలుపెట్టినట్టు అర్థమవుతోందని, కానీ ఈసారి ప్రజలు నమ్మబోరని అన్నారు. అలాంటి కుట్ర రాజకీయాలు తమకు తెలియన్నారు. కులాల మధ్య గొడవలు సృష్టించే పనికిమాలిన రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని వైసీపీ నేతలను



నాగేశ్వరరావు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, నాయకులు ఘట్టమనేని చెంచురామయ్య, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధు, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు, షేక్ సలాం, గుత్తా మాలకొండయ్య, పిల్లిమిట్ల ప్రసాద్, తిరుమలరావు, చిత్తారి శ్రీనివాసులు, గురజాల బెంజిమెన్, ఈదర సుధాకర్, చుండూరి శ్రీను, కాకుమాని మాల్యాద్రి, నాళం బుజ్జి, బద్దిపూడి శిఖామణి, షేక్ రహంతుల్లా, మహిళా నాయకులు ద్రాక్షాయని, ఎస్తేరమ్మ, కంసాని మయూరి, రసూల్ బి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల తప్పిదాలకు బలౌవుతున్న రైతులు.

**-.సిపిఐయంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 07:



బండిఆత్మకూరు మండలం పెద్దదేవలాపురం గ్రామంలో ఇటివల అధికారులు జగనన్న భూ రక్ష పేరుతో రీసర్వే చేపట్టి రైతులు 700 పాసుపుస్తకాలు ఇవ్వగా అందులో ఐదు వందల పాసుపుస్తకాలు తప్పుడు తడకన వున్నాయని రైతులు ఈ పాసుపుస్తకాలు మాకొద్దని చెప్పగా తప్పులుంటే మళ్ళీ సరి చేస్తామని చెప్పడం సమంజసమైన పద్ధతి కాదన్నారు సాక్షాత్తు ఒక ఆర్డిఓ గారే రైతులను మభ్య పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పుడున్న తప్పులను సరి చేసుకోవాలంటే రైతులు ఎన్ని ఏండ్లు కార్యాలయాల చుట్టూ తిరగాలో వారికి తెలియంది కాదు ఒక ప్రభుత్వ కార్యాలయంలో చిన్న తప్పు నుసరిచేయమంటే విఆర్ ఓ దగ్గర నుండి తహసిల్దార్ ఆర్డిఓ కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ఎన్ని రోజులు తిరగాల్సి వస్తుందో అధికారులకు తెలియదా అని వారు సూటిగా ప్రశ్నించారు? అప్పటికప్పుడు తప్పుడు తడకన చేసిన పాస్ పుస్తకాలను తక్షణమే సరిచేసి రైతులకు ఇవ్వాలని సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ గా మేము డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో అదే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# నూనెపల్లి పశువుల సంతను సందర్శించిన మార్కెట్ యార్డ్ చైర్మన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 07:



నంద్యాలలోని నూనెపల్లె పశువుల సంతను నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో రైతులకు కల్పించే మౌలిక సదుపాయాల గురించి రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

అదేవిధంగా మార్కెట్లో వర్షాకాలం వస్తే బురదమయమయ్యే రోడ్లను ఆయన పరిశీలించి,అధికారులకు తగిన సూచనలు అందజేయడం జరిగింది.తొందర్లోనే మార్కెట్ యార్డు నందు రోడ్లు, డ్రైనేజీలు,పశువులకు కావలసిన త్రాగునీటి వసతిని ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంట మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ శ్రీనివాసులు,యార్డ్ అసిస్టెంట్లు మధు, మద్దిలేటి,సద్దాం,నరసింహులు,గ్రేడర్ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# పోలూరు గ్రామంలో ఘనంగా జగనన్న సురక్ష కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 07:

నంద్యాల మండలం పోలూరు గ్రామం లోని ఆర్ సి ఎం ఎయిడెడ్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ దేరెడ్డి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో పేదల పట్ల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సీఎం జగనన్న చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నడానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమే నిదర్శనం అని మార్కెట్ యార్డు చైర్మన్ దేరెడ్డి మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు.పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ ఇంటి వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపుల ద్వారా వైద్య సేవలను అందిస్తూ అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో ఈసీజీ, యూరిన్, హిమోగ్లోబిన్, షుగర్ తదితర వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

# మాల్యాద్రి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు

కందుకూరు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో సీనియర్ జర్నలిస్ట్ కసుకుర్తి మాల్యాద్రి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.

శ్రీనగర్ కాలనీలోని వారి ఇంటికి వెళ్లి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరావు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, దార్ల శ్రీను, నల్లుపు ఆంజనేయులు, దార్ల మాలకొండయ్య, నల్లపు మల్లికార్జున, గంటినపల్లి వేణు, నార్ల నాగభూషణం, శరత్, రామకృష్ణ, కందుకూరి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు, లింగాబత్తిన మాల్యాద్రి, పూరిమిట్ల మాల్యాద్రి, మనికే మాల్యాద్రి ఇతర నాయకులు పాల్గొన్నారు..